

నేటి పీజీ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పిజి నాల్గవ సెమిస్టర్ పరీక్ష యస్వీయూ వివిధ దూరవిద్యా కేంద్రాల ద్వారా వివిధ పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తోంది. అయితే సోమవారం బంద్‌కు టిడిపి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఒక్కరోజు మాత్రం రద్దు చేస్తున్నట్లు ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహ్మద్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. రద్దు చేసిన పరీక్షను పరీక్షల షెడ్యూల్ పూర్తయిన చివరి రోజు అంటే చివరి పరీక్ష తరువాత రోజు జరుపుతామని వెల్లడించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.



అదే నిర్బంధం.. ఇళ్లలోనే దీక్షలు

- గంగమ్మకు 'వివాహ దినోత్సవ' మొక్కు
- నల్ల బెలూన్లతో మోకాళ్లపై నిరసనలు
- ప్రధాన నాయకత్వం గృహనిర్బంధం
- జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్



గూడూరులో ఇంట్లోనే నిరసనలు

రేపు బంద్‌కు పిలుపు

తిరుపతి టౌన్ : నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో పార్టీశ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా సోమవారం రాష్ట్ర బంద్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెనాయుడు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని జిల్లా నేతలు విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రెండో రోజు ఆదివారం రాష్ట్ర కేంద్రం పిలుపు మేరకు మండల కేంద్రాల్లో నిరసన దీక్షలు జరిగాయి. నల్ల బెలూన్లను ఎగురవేస్తూ టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. చంద్రబాబుకు 14 రోజులు రిమాండ్ విధించడంతో ప్రభుత్వం 144 సెక్షన్ అమలు చేస్తోంది. దీంతో అనుమతి లేకుండా నిరసనలు, ర్యాలీలు నిర్వహించకూడదని హుకుం జారీ చేసింది. ప్రధాన నాయకత్వాన్ని గృహనిర్బంధంలోనే ఉంచడంతో కొన్నిచోట్ల నేతలు తమ ఇళ్లలోనే నిరసన దీక్షలను కొనసాగిస్తున్నారు.

తిరుపతిటౌన్‌లో.. ఆదివారం, సెప్టెంబర్ 10న చంద్రబాబు, భువనేశ్వరి వివాహ దినోత్సవం కావడంతో తిరుపతి కార్పొరేటర్ ఆర్‌సి మునిక్రిష్ణ ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయం వద్ద మొక్కు తీర్చారు. వివాహం జరిగి 42 సంవత్సరాలు అయిన సందర్భంగా 42 కొబ్బరికాయలు కొట్టి, వారి పేరుతో అర్చన చేయించారు. తప్పుడు కేసుల నుంచి మచ్చలేని మనిషిగా నారా చంద్రబాబునాయుడు బయటకు రావాలని, మళ్లీ ఈ రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, శంకర్, సుబ్బయాదవ్, గంజి సుధాకర్‌రెడ్డి, నాగ ప్రతాప్ పాల్గొన్నారు. **రేణిగుంటలో...** టిడిపి పట్టణ అధ్యక్షులు మహబూబ్‌బాషాను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. **పుత్తూరు టౌన్‌లో...** తెలుగు తమ్ముళ్లు లక్ష్మీనగర్ కాలనీ వద్ద నల్లబెలూన్లు, నల్లబ్యాడ్జీలు, కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లతో నిరసన తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగంరెడ్డి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, రవికుమార్ తదితరులను హౌస్ అరెస్టు చేశారు. చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బురదచల్లి అక్రమ అరెస్టు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మనిరెడ్డి, సంతోష్, లక్ష్మీపతి, నారాయణ, మహేష్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో... మాజీ ఎఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శనివారం ఉదయం నుంచి టిడిపి నాయకులను గృహనిర్బంధం చేశారు. ప్రధాన కూడళ్లలో భారీ బందోబస్తు నిర్వహించారు. విజయభాస్కర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి తన ఇంట్లోనే నిరసన చేపట్టారు. త్వరలోనే వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. సన్నారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉగ్గుమూడి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. **గూడూరులో..** చంద్రబాబును రాజకీయ కక్షతో అరెస్టు చేయించారని మాజీ ఎంఎల్‌ఎ పాశం సునీల్‌కుమార్ అన్నారు. ఆయన నివాసంలో శనివారం రాత్రి కాగడాలతో నిరసన తెలిపారు. ఆదివారం రిలేదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాటంబేడి శివకుమార్, లీలావతి, భారతి, పెంచలయ్య, జహంగీర్ పాల్గొన్నారు. **వెంకటగిరిలో...** తహశీల్దార్ కార్యాలయం వద్ద సామూహిక నిరాహారదీక్ష చేపట్టారు. అయితే పోలీసులు దీక్షా కేంద్రాన్ని భగ్నం చేశారు. మండల అధ్యక్షులు పప్పు చంద్రమోహన్‌రెడ్డి సిఎం డౌన్‌డౌన్, పోలీసుల జులుం నశించాలి అంటూ నినాదాలు చేశారు. దీక్షను భగ్నం చేసిన ఎస్‌ఐ నరసింహారావు నాయకులను స్టేషన్‌కు తరలించి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. **శ్రీకాళహస్తిలో...** పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతుండగా టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో పోలీసులకు కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు బలవంతంగా లాక్కెళ్ళే క్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి సొమ్మసిల్లి పడిపోయాడు. ఆయనను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించారు. టిడిపి ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డిని గహ నిర్బంధం చేయడంతో ఆయన అక్కడ నుంచే తన నిరసనను కొనసాగించారు.

కార్యకర్త మతదేహానికి నివాళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చంద్రబాబు అరెస్టు వార్త విని గుండెపోటుతో మతి చెందిన టిడిపి కార్యకర్త వెంకటరమణ మతదేహానికి ఆ పార్టీ నాయకులు గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు నివాళులర్పించారు. వెంకటరమణ మతదేహాన్ని ఆదివారం ఆయన స్వగ్రామం తంగెళ్లపాలెం తీసుకొచ్చారు. నివాళులర్పించి, కుటుంబానికి భరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు.

జనసేన నాయకులు అరెస్ట్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శనివారం హైదరాబాదు నుంచి విజయవాడకు వస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తూ.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ 'చలో విజయవాడ' కు పిలుపునిచ్చారు.. ఆదివారం తిరుపతి లో పోలీసులు కిరణ్ రాయల్, రాజారెడ్డి, బాబ్జీ, తదితర ముఖ్య నేతలను అరెస్టు చేసి ఎం.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిని నిర్బంధించారు.. ఈ సందర్భంగా కిరణ్ రాయల్, మాట్లాడుతూ తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను అడ్డుకుంటే చూస్తూ జనసైనికులము ఊరుకోమని, మంగళగిరిలో తమ పార్టీ కార్యాలయంలో పీ.ఏ.సీ సమావేశానికి విచ్చేస్తున్న తమ అధినేత పవన్ కళ్యాణ్ ని పోలీసులు అడ్డుకున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రతిపక్షాలపై అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను నిరసిస్తూ చలో విజయవాడ కు పిలుపునిస్తే మమ్మల్ని అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించటం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



శ్రీకాళహస్తిలో..

రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. రుణమాఫీపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. సిఐటియూ కార్యాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడులు పెరిగి, గిట్టుబాటు ధరలు లేక, అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం 40 మంది కార్పొరేట్లకు రూ.14 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం, 13 కోట్ల మంది రైతులకు నాలుగు లక్షల కోట్ల రూపాయల రుణాన్ని ఎందుకు మాఫీ చేయరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా రైతులు అనేక సంక్షోభాల్లో కూరుపోయారనీ, వ్యవసాయ రంగాన్ని గట్టున పడేయడానికి రైతు రుణమాఫీ పథకం ఒక్కటే ఆధారమని తెలిపారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతు రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్, ఉపాధ్యక్షుడు వందవాసి నాగరాజు హేమలత, అల్లెయ్య, జోగి శివకుమార్, ధనుంజయలు, బత్తెమ్మ ,వరలక్ష్మి, శంకరయ్య, ముని శంకర్, బత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతుసంఘం జిల్లాస్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ..

సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులతో విద్యా వ్యాపారం

ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సామ

ప్రజాశక్తి - క్యాంపస్ (ఎస్వీయూ)

యూనివర్సిటీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నిధులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నెలవారీ జీతాలకూ చాలకపోవడంతో దేశవ్యాప్తంగా రెగ్యులర్ సీట్లతో పాటు, సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లు తీసుకొచ్చి ఉన్నత విద్యను అంగట్లో సరుకులా అమ్మేందుకు నూతన జాతీయ విద్యా విధానం అవకాశం ఇచ్చిందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సామ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యా వ్యాపారం లాభసాటిగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీ అధ్యాపక పోస్టుల రేషనలైజేషన్ ఉత్తర్వులను రద్దు చేసేలా ఈ కన్వెన్షన్ ద్వారా భవిష్యత్ కార్యాచరణకు ఆయా యూనివర్సిటీల నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎస్వీయూలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న యూనివర్సిటీల రాష్ట్ర కన్వెన్షన్‌కు ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతికి నమూనాలుగా ఉండాల్సిన విశ్వ విద్యాలయాలు, పరిశోధనలకు ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడంతో తిరోగమన దశలో ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ పరిస్థితులపై చర్చించకుండా దేశం పేరుపై రగడ సృష్టిస్తూ రాజకీయ లబ్దిపొందే ప్రయత్నం చేస్తోందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వం విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని హరించేలా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులను రేషనలైజేషన్ చేస్తున్నారని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోనూ అనేక రకాలైన కోర్సులను ఇతర కోర్సుల్లో విలీనం చేయడం, లేదా డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లోకి ఆ కోర్సులను మార్పు చేయడం విశ్వ విద్యాలయాల ప్రగతికి గొడ్డలిపెట్టు వంటిదని అన్నారు. దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల సమస్యలపై కార్యాచరణ కు కేరళ వేదికడి సెప్టెంబర్ 25,26, 27 తేదీ లలో దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల విద్యార్థుల కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కన్వెన్షన్ లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్, కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మాధవ్, కిరణ్, జిల్లా నాయకులు రవి, అక్బర్, అశోక్, ఎం.ఆర్. నాయక్, పథ్వి, సునీల్ వివిధ యూనివర్శిటీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.



'సంతాన సాఫల్యత కత్రిమ మేధస్సు' పై వర్క్‌షాప్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎస్ వి వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థుల భవనంలో సంతాన సాఫల్యత లో కత్రిమ మేదస్సు పాత్ర పై చర్చ, సంతాన సాఫల్యత అల్ట్రాసౌండ్ వినియోగం పై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఆదివారం జరిగిన . ఈ వర్క్ షాప్ ను ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్. ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చెన్నై నుంచి వచ్చిన ఎస్సార్.ఎం.సి.మెడికల్ కాలేజ్ ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ సంజీవరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సంతాన సాఫల్యత లో కత్రిమ మేధస్సు అనే అంశం మీద చర్చ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క మెలకువలు పీజీ వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని రాబోవు రోజుల్లో ఇంటిలిజెంట్ ఆర్టిఫిషియల్ అనే టెక్నాలజీని ఉపయోగించుకుని వైద్యంలో పెను మార్పులను ఆయన తెలిపారు. అదేవిధంగా సంతాన సాఫల్యత అల్ట్రాసౌండ్ వినియోగము ఉపయోగించు పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. ఇలాంటి వర్క్ షాప్ వల్ల పీజీ వైద్య విద్యార్థులకు, మీ అనుభవాలు మెలకువలు తెలుసుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఎంతో దోహదపడుతుందని డాక్టర్ పార్థసార రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఎస్వీ వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత సుబ్రహ్మణ్యం, రుయా ఆసుపత్రి పూర్వ సూపరిటెండెంట్ డాక్టర్ భారతి, అంకుర ఆసుపత్రి డాక్టర్ జి లతా, ప్రసూతి వైద్యశాల విభాగాధిపతి డాక్టర్ ప్రమీల దేవి, సెక్రటరీ ఉమాదేవి, వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీవారి దర్శనం టోకెన్ లేని భక్తులకు 24గంటలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. సెలవుదినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. శ్రీవారి దర్శనం కోసం ఆదివారం అన్ని కంపార్ట్మెంట్లు నిండిపోయి క్యూ లైన్ లో భక్తులు వేచి చూస్తున్నారు. దీంతో టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనానికి 5 గంటల సమయం, రూ.300 ప్రత్యేక దర్శనానికి మూడు గంటల సమయం పడుతుంది. వారాంతం కావడంతో శని, ఆదివారాల్లో రద్దీ నెలకొంది. మరోవైపు బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండడంతో తిరుమలలో ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

సంక్షేమ హాస్టళ్లలో మోటార్లు మరమ్మతు

ప్రజాశక్తి- తొట్టంబేడు

తొట్టంబేడు మండల కేంద్రంలోని శ్రీ ధర్మరాజుల స్వామి గుడి ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్స్ 1,2 లో తాగునీటి మోటార్లు మరమ్మతులకు గురి కావడంతో తాగునీటికి ఇబ్బంది ఏర్పడింది. దీంతో హాస్టల్స్ వార్డెన్ తొట్టంబేడు మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి దష్టికి తీసుకుపోవడంతో ఆమె స్పందించి వెంటనే తొట్టంబేడు సర్పంచ్ సుబ్బయ్య కు మోటార్లు మరమ్మత్తు పనులు చేయించాల్సిందిగా సూచించారు. దీంతో సర్పంచ్ సుబ్బయ్య హాస్టల్స్ లో తాగునీటి మోటార్లను బాగు చేయించే పనులును ఆదివారం ప్రారంభించారు. మోటర్లు మరమ్మత్తు పనులు పూర్తి చేసే లోపు హాస్టల్స్ లోని బాలికలకు నీటికి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన సర్పంచ్ ను హాస్టల్ వార్డెన్ విద్యార్థులు అభినందించారు.

ఆంగ్లభాషపై ప్రావీణ్యం పెంచుకోవాలి

స్పార్క్ ఆఫ్ ది ఇయర్‌గా పూజశ్రీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విద్యార్థులు పోటీ ప్రపంచంలో తమ లక్ష్యాలను చేరుకోవడంలో ఆంగ్ల భాష పై పట్టు ఆవశ్యకతను తెలుసుకొని ముందడుగులు వేయడానికి కాన్ఫ్లూయన్స్ పేరుతో పలు పోటీలను నిర్వహిస్తున్నామని ఎమరాల్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు విశ్వనాథరెడ్డి, గిరిధర్ తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని నరసింహతీర్థం రోడ్డులో గల ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం బీకాం, బీఎస్సీ, బిబిఏ, బీసీ విద్యార్థులకు ఆంగ్ల భాష సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం కోసం టాక్ ది టాక్, లిజన్ అప్, ఫిక్షన్ డిక్షన్, ఇన్క్ క్రాఫ్ట్ తదితర పోటీలను నిర్వహించామన్నారు. లిజన్ అప్ లో ప్రతిభ–బీకాం, నిఖిత–బిబిఏ, టాక్ ది టాక్ లో పూజశ్రీ–బీబీఏ, కె.పవన్–బీకాం, ఫిక్షన్ డిక్షన్ లో శారాన్ హనీ–బీఎస్సీ, క్రిష–బీబీఏ, ఇంక క్రాఫ్ట్ లో లలిత–బీసీఏ, దేవిశ్రీయ–బీసీఏ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్లు మునిరత్నం, జానకిరామ్, శ్రీనివాసులు, నాధముని, పార్థసారథి, ప్రిన్సిపాల్ జాఫర్, అధ్యాపకురాలు గ్రేస్ వినీల, అమ్మాజీ, వసుంధర, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.



వర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - క్యాంపస్

ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానిక్ ఇంజనీరింగ్ విభాగంలో పూర్వ విద్యార్థి రాచమల్లు ఫ్లోరింగ్స్ చైర్మన్ రాచమల్ల శివప్రసాద్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఆధునీకరించబడిన మెకానికల్ ఇంజనీరింగ్ నూతన వర్క్‌షాపును ఆదివారం విసి ఆచార్య కె.రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య కె.రాజారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వర్సిటీలోని వివిధ విభాగాలలో వారి యొక్క చేయూతనందించి వర్సిటీ అభివద్ధికి బాటలు వేస్తున్న వారిని కొనియాడారు. పూర్వ విద్యార్థులు వర్సిటీకి తమ వంతు సాయం చేయడం నిజంగా అభినందనీయం అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో నూతన వర్క్ షాప్ కు ఆర్థిక సహకారం అందించిన దాత రాజమల్లు శివప్రసాద్ రెడ్డి సహకారం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ మాజీ సీఎండి గోపాల్ రెడ్డి, అమర్ రాజా మాజీ జిఎం దామోదర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ వి ఎస్ సత్యనారాయణ, ఆచార్య దామోదర్ రెడ్డి, ఆచార్య భాను, ఆచార్య దివాకర్ రెడ్డి, ప్రాజెక్టు నిర్వాహకులు ఆచార్య అరుణ, అధ్యాపకులు ఆచార్య హేమ పాల్గొన్నారు.



సిఐడి కాదది.. జెపిఎస్ ..! : సిపిఐ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినది సిఐడి కాదని, జెపిఎస్ (జగన్ ప్రైవేట్ సైన్యం) అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. పిచ్చి పరాకాష్టకు చేరినపుడే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడతారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం అఖిలపక్ష పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. తిరుపతి బైరాగిపట్టెడలోని కార్యాలయంలో రాష్ట్ర నేతలు హరినాథ్‌రెడ్డి, రామానాయుడుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సాక్షాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర విచారణ సంస్థగా ఉండాల్సిన సిఐడి పోలీసు విభాగం పూర్తిగా జగన్ ప్రైవేట్ సైన్యంగా మారిందా? అనే అనుమానం వస్తోందన్నారు. రాష్ట్రంలో సాగుతున్న నియంత పాలనా పోకడలు, ప్రజాకంఠక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. ఈ మీడియా సమావేశం లో సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా నాయకులు చిన్నం పెంచలయ్య పాల్గొన్నారు.

నెత్తం గ్రామంలో బాత్రూం వద్ద నాగుపాము హల్‌చల్




పామును గోతాంలో బంధిస్తూ...

పుత్తూరు టౌన్ : నెత్తం గ్రామంలో ఓ ఇంటి బాత్రూం వద్ద నాగుపాము దూరి హల్చల్ చేసింది. వెంటనే ఫారెస్టు శాఖ సిబ్బంది శ్రీకాంత్‌కు సమాచారం ఇవ్వడంతో స్నేక్ శ్రీకాంత్ అక్కడకు చేరుకుని పామును సురక్షితంగా పట్టుకున్నాడు. దూర ప్రాంతానికి తీసుకెళ్లి వదిలిపెట్టాడు. స్నేక్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటి బయట ప్రాంతాల్లో పామును పట్టుకోలేమని, ఇంటి లోపలైతే సులభంగా పట్టుకునే వీలుంటుందని తెలిపారు. తనకు గతంలో ప్రమాదం జరిగి కాళ్లకు రాడ్‌లు పెట్టినందు వల్ల తాను వాహనాలు నడపలేనని చెప్పారు. మరొకరి సాయంతో రావాల్సి ఉంటుందని తెలిపారు.

నేటితరానికి గౌరిపెద్ది పాండిత్యం అవసరం : టిటిడి చైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

గౌరి పెద్ది రామసుబ్బ శర్మ పాండిత్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి తరానికి ఎంతో ఉందని టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. గౌరి పెద్ది రామసుబ్బ శర్మ 101వ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ అన్నమాచార్య కళామందిరంలో జరిగిన సభకు చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కరుణాకర రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన సాహితీ సజన చేసిన ప్రముఖులలో గౌరి పెద్ది ఒకరని అన్నారు. తమ చిన్న తనంలో తెలుసుకున్న సాహితీ విషయాలను తలచుకుని నేటి తరం వారిని చూసి బాధపడటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. అన్నమాచార్య కళామందిరం, త్యాగరాజమందిరం తిరుపతి లో గొప్ప సాహితీ వేదికలుగా నిలిచాయన్నారు. నేటి కాలంలో సాహిత్య పుస్తకాలు చదివే అలవాటు తగ్గి పోయిందని, ఇది సమాజానికి మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ నవచండీ సంప్రదాయం– వైదికత, పమిడి కాల్వ మధుసూధన్ గౌరిపెద్ది వారి సాహిత్య సంవీక్షణం, డాక్టర్ నాగరాజ్య లక్ష్మి గౌరి పెద్దివారి పాండిత్యం–అవధాన పద్య సౌరభం అంశాలపై ఉపన్యసించారు. గౌరి పెద్ది కుమారులు శంకర భగవాన్ పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ సభకు అధ్యక్షత వహించారు.



చైర్మన్ పదవి దళితులకు దక్కేనా?

పోలేరమ్మ ఆలయ కమిటీపై తొలగని ప్రతిష్టంభన

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి పోలేరమ్మ గుడి కమిటీ చైర్మన్ పదవి ఎస్‌సి సామాజిక వర్గానికి అవకాశం దక్కుతుందా? అని ఆ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ఈ దేవస్థానాన్ని 1992 దేవాదాయ, ధర్మాదాయశాఖ స్వాధీనం చేసుకుంది. వెంకటగిరి రాజ కుటుంబీకుల చేతుల్లో ఈజాతర నిర్వహించేవారు. గత పాలక మండలిని స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి నియమించారు. కమిటీ కాల పరిమితి పూర్తి అవడంతో పోలేరమ్మ ఆలయ చైర్మన్ పదవికి ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపాల్టీ పరిధిలోని 14వవార్డు కౌన్సిలర్ ఆరిశంకరయ్య ఈ చైర్మన్ పదవి వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టిలకు ఇవ్వాలని వేడుకున్నారు. దేవాదాయశాఖ ఈ గుడిని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గానికి చైర్మన్ పదవి దక్కలేదు. ఈ సారైన ఈపదని తమ సామాజిక వర్గానికి దక్కుందని ఆ వర్గాల నాయకులు ఆశిస్తున్నారు. వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త బాధ్యతలు తీసుకున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఈ జాతరను రాష్ట్ర పండుగ గుర్తింపును తీసుకొచ్చారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన జాతరలలో ఒకటైన వెంకటగిరి పోలేరమ్మ జాతర పూర్వకాలం నుంచి ప్రతి ఊరిలో గ్రామ దేవతలను విశేషంగా పూజించేవారు. ఇది సంప్రదాయబద్ధంగా నేటికీ అమలు అవుతుండడంతో వెంకటగిరి పోలేరమ్మ జాతర నేటికీ వైభవంగా జరుగుతోంది. పోలేరమ్మ జాతర ప్రతి సంవత్సరం వినాయక చవితి తర్వాత వచ్చే బుధవారం మొదటి చాటింపు మొదలై ఆ తర్వాత రెండో బుధవారం రెండో చాటింపు, ఆదివారం ఘటోత్సవంతో జాతర మొదలై మూడో వారం బుధ గురువారాల్లో జాతర ముగుస్తుంది. కొన్ని దశాబ్దాలుగా ఈ జాతర నిర్వహిస్తున్నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. జాతర ప్రతి సంవత్సరం చేయడం ఆచారంగా మారింది. చాటింపు రోజు నుండి పట్టణంలో శుభకార్యాలు చేయడం మాను కుంటారు. లక్షలాది మంది భక్తులు ఈ జాతరలో పాల్గొంటారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని చుక్కల జింక మృతి



ప్రజాశక్తి -దొరవారిసత్రం : గుర్తు తెలియని వాహనం ఢీకొని చుక్కల జింక మృతి చెందినసంఘటన దొరవారిసత్రం మండ లంలోని ఆదివారం చోటు చేసుకుంది. దొరవారిసత్రం బీసీ గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న జాతీయ రహదారి పక్కనే జింక మృతదేహాన్ని స్థానికులు గుర్తించి ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. తరచూ అటవీ ప్రాంతంలో ఉండాల్సిన జింకల గుంపు గత వారం రోజులుగా ఆ పరిసర ప్రాంతంలో సంచరిస్తున్నాయనే సమాచారం ఉంది. ఈనెల ఏడవ తేదీ మరో జింక పిహెచ్‌సి ప్రాంతంలో సంచరిస్తుండగా పట్టు కొని ఫారెస్ట్ సిబ్బందికి అప్పగించిన సంఘటన తెలిసిందే..జింక మృతదేహాన్ని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాసులు, బాలాజీలు రేంజర్ ఆదేశాల మేరకు పోస్టుమార్టం నిర్వహించి తగులబెట్టి భూమిలో పూడ్చి వేశారు. అడవిలో సంచరించాల్సిన జింకలు తరచూ, గ్రామాల్లోకి, గొర్రెల మందల్లోకి, రావడం రాత్రి వేళల్లో హైవే పై సంచరించడంతో జింకలు మృత్యు వాతన పడుతున్నాయి.

కష్ట పడితేనే కీలక పదవులు: ఎమ్మెల్యే



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 'కష్టపడితే పదవు లిస్తా..తేడా వస్తే తాట తీస్తా...' అంటూ వైసిపి కార్యకర్తలనుద్దేశించి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. పట్టణంలోని పానగల్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో వైసిపి యువజన విభాగం నూతన అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తన అండ ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన బీసీలకు నామినేటెడ్ పోస్టులతో పాటు, పార్టీలో కీలక పదవులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అయితే కొంతమంది పార్టీ యేతర కార్యకలాపాల్లో పాలుపంచుకుంటూ తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తు న్నారనీ, రెండు పత్రికలను అడ్డుగా పెట్టుకుని కథనాలు రాయి స్తున్నారనీ, వారిపై కచ్చితంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి ప్రజలకు సేవ చేయడంలో తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టాననీ, ఆస్తులు అమ్మి అయినా ప్రజలకు అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. అయితే కొందరు నాయకులు శ్రీకాళహస్తిలో ఆస్తులు సంపాదించుకొని హైదరాబాదులో అక్రమంగా కూడబెడుతున్నారని పరోక్షంగా బొజ్జల కుటుంబం పై ఆరోపణ చేశారు. త్వరలో శ్రీకాళహస్తి ప్రజలకు మంచి రోజులు రానున్నాయనీ, రూ.54 కోట్ల వ్యయంతో రెండంచెల ఎస్టిపి ప్లాంట్ పనులు పూర్తయితే స్వర్ణముఖి ప్రక్షాళన తో పాటు, రైతులకు సాగునీరు అందించే బృహత్తర అవకాశం ఏర్పడుతుందన్నారు. శ్రీకాళహస్తి ప్రజలు ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న హిందూ శ్మశాన వాటిక పనులు చివరి దశలో ఉన్నా యన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు.



గురువులను సన్మానిస్తున్న దృశ్యం

గురువులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురు పూజోత్సవం సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గురువులను సన్మానించడం తమ సంస్థకు ఆనవాయితీ, గౌరవం అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రీ చైతన్య స్కూలు ఆడిటోరియంలో వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఎనిమిది మంది గురువులను గజమాల, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రోహిణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ పాస్ట్ ప్రసిడెంట్ స్నేహలత రెడ్డి , ప్రసిడెంట్ విష్ణు వందన ,సెక్రెటరీ శశిరేఖ , ఆంధ్ర మహిళా మండలి ప్రసిడెంట్ జమున, ప్రగతి సేవా ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాకాటి రామ్మోహన్ రావు, ఐటిఐ ప్రభాకర్, ప్రజేంద్ర రెడ్డి, గ్రానైట్ ప్రభాకర్, ప్రభాకర్, కుమార్ నాయుడు, వాకాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.



సోషల్ వర్క్ విభాగాధిపతికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డా. పి.తవితా తులసి, సురా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును విశాఖపట్నం సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. సామాజిక సేవకి ఈ అవార్డును గూడూరు మహాలక్ష్మి స్పెక్ట్ పౌండెర్, స్పెక్ట్స బృందం చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డు తో పాటు 5వేల రూపాయల పారితోషికం అందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి పుస్కారాలు ఎంతో మందికి ఆదర్శం కావాలని కొనియాడారు. ఈ సందర్భంగా వర్సిటీ విసి, రిజిస్ట్రార్ ఆమెకు అభినందనలు తెలిపారు.



భారతీయ ప్రజాస్వామ్య పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు

భారతీయ ప్రజాస్వామ్య పార్టీ కార్యవర్గ ఎన్నిక

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ఇండియా జననాయక పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం తిరుపతి. నగరంలోని ఎల్.వి. కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఐజెకె జాతీయ అధ్యక్షులు డాక్టర్ రవి పచ్చ ముత్తు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆంధ్ర, తమిళనాడు నుంచి ఐజెకె పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు రవి పచ్చముత్తు ఆంధ్రరాష్ట్ర పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఐజెకె రాష్ట్ర అధ్యక్షులుగా వై. జగన్నాధం, సభ్యులుగా జి పి. నరేంద్ర బాబు, జి. మదన మోహన్, పి. గీత, వి. విజయగోపాల్, ఎస్. జమున, సి.ప్రకాష్ రెడ్డి, టి. వెంకటరమణ, వై. అన్నెమ్మ ను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, కలిసి కట్టుగా పనిచేస్తామని, కార్యవర్గ సభ్యులు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని, ప్రజలతో మమేకం కావాలని నూతన కార్యవర్గానికి జాతీయ అధ్యక్షులు సూచించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం జాతీయ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు.



సీతారాముల స్వామి ఆలయానికి భూమి పూజ

ప్రజాశక్తి -తొట్టంబేడు: మండలంలోని లింగంనాయుడు పల్లి పంచాయతీ, కురవకనేరిలో సీతారాముల స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యం పవిత్ర రెడ్డి చేతుల మీదగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ్ నాయుడు, సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయుడు, గుడ్లూరు మయూర్, చింత రాజేంద్ర, రత్న శేఖర్, ఆనంద్, మనోజ్, మురళి, జీ.వి నాయుడు, సురేష్, వెంకట్ కృష్ణ, ఊసురయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

శేషాచలం అడవులు ఔషధ మొక్కల సంపదకు నిధి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: శేషాచలం అడవులు ఔషధ మొక్కల సంపదకు నిధి అని ఇక్కడ ఉన్న అరుదైన ఔషధ వృక్ష సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆయుర్వేద సలహాదారు డాక్టర్ కౌస్తుభ ఉపాధ్యాయ అన్నారు. శేషాచలం అడవులలోని ఔషధ మొక్కలను అన్వేషించడానికి , వాటి ఔషధ ఉపయోగాలను గుర్తించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ, టీటీడీ ఆయుర్వేద కళాశాల, సహకారంతో, ఎస్వీ ఆయుర్వేద కళాశాలలో ఆదివారం సాయంత్రం 'క్షేత్ర సందర్శనల ద్వారా తిరుమల కొండలలో వృక్షజాలాన్ని గుర్తించడం' అనే అంశంపై మూడు రోజుల శిక్షణ ప్రారంభించింది. ఈ సమావేశంలో డాక్టర్ కౌస్తుభ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరం, డాక్టర్ పవన్‌కుమార్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాశక్తి -ఏర్పేడు : యువ నేస్తం అసోసియేషన్ ఆఫీస్ దగ్గరలోని స్థానిక రాజుల పళ్లెం ఎస్టీ కాలనీ లో నివసిస్తున్న చెంగమ్మ కుటుంబ పరిస్థితి దీనంగా మారడంతో ఏర్పేడు మండల యువ నేస్తం అసోసియేషన్ కోఆర్డినేటర్ నెంబర్ అరుణ తెలపడంతో వారికి యువ నేస్తం తరపున 60 కేజీల బియ్యం , కూర గాయలు, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు దాతల సాయంతో అందించారని వ్యవస్థాపకులు మధురాంతం మునిశేఖర్ రెడ్డి తెలిపారు. చెంగమ్మ కుమారుడు శివ తిరుపతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువల్ల మధ్య లోనే చదువును ఆపారని అయితే అతని చదువుకు విద్య సామాగ్రిని అందించారు. అతని పూర్తి చదువు వరకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏర్పేడు మండల కోఆర్డి నేటర్ అరుణ, శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ నాగమణి, వాలంటరీలు వెంకటేశు, హేమ పాల్గొన్నారు.

డ్రైనేజీ పూడ్చివేత..తొలగని దుర్గంధం



ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం లోని చోడవరం గ్రామంలో డ్రైనేజీని పూడ్చే స్తున్నారు. ఈ కాలవను పూడ్చి వేయడం వల్ల డ్రైనేజీ నీరు గ్రామంలో నిల్వ చేరి దుర్గంధ భరితం వెదజల్లుతోందని గ్రామ స్తులు వాపో యారు. ఇకనైనా సంబం ధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం వుంది.

గణాంక శాస్త్రంలో ఉత్తమ ఫలితాల సాధన పద్ధతులపై అవగాహన



ఉపన్యాసకులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, గణాంకశాస్త్ర విభాగంలో పద్మవిభూషణ్ డాక్టరు సిఆర్‌రావు చే స్థాపించిన 'సిడి నాయుడు, ఆర్యాట్ లక్ష్మీకాంతం' ధర్మనిధి ఉపన్యాసాన్ని ఎస్‌వియు ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పద్మ విభూషణ్ డా. సి. ఆర్ రావు గొప్పదనం గురించి పరిచయం చేశారు. ఈ ఉపన్యాసానికి వక్తగా ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టిట్యూట్ , చెన్నై మాథమాటికల్ ఇనిస్టిట్యూట్ లలో పనిచేసిన డాక్టరు బివి రావు ప్రసంగించారు. కైనటిక్ ఎనర్జీ సిద్ధాంతాన్ని గణాంకశాస్త్రంలో ఉత్తమ ఫలితాలు రాబట్టడానికి ప్రయోగా త్మకంగా ఉపయోగించే పద్ధతులు వివరించారు. ఈ సమావేశంలో ప్రముఖుల సమక్షంలో "తిరుపతి ఇంటర్నేషనల్ స్టాటిస్టిక్స్ అసోసియేషన్ ' ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌వియు పక్షాన గణాంకశాస్త్ర విభాగాధిపతి డా. సరోజమ్మ నిర్వహించారు. సభలో ఆచార్య సుబ్రహ్మణ్యం, ఆచార్య బాలసిద్ధముని, ఆచార్య వెంకట్రామయ్య, మల్లికార్జున రెడ్డి, డాక్టరు వెంకట రమణారెడ్డి, డాక్టరు మణి , పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం



వృద్ధురాలికి ఆర్థికసాయం అందిస్తున్న షిరిడి అక్షయ సేవా సంస్థ నిర్వాహకులు

ప్రజాశక్తి -కోట : 'వృద్ధాప్యంలో ఇంటి బయటకు వచ్చి ఏదైనా సహాయం చేయండి నాయనా..' అని అడిగేవారికి లేదనకుండా సాయం చేసే మనసు అల్లం రమణయ్యది.. దండం పెట్టి అటు నడుస్తూ వెళ్తున్న శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు రమణయ్య ముందు మూడు కాళ్లతో 85 సంవత్సరాల ముసలావిడ ప్రత్యక్షమైంది. ఒక్కసారిగా వణుకుతూ మూడు కాళ్లతో ఆ ముసలావిడని చూసిన రమణయ్య ఆశ్చర్యపోయాడు. కాసేపటి తర్వాత 'ఎవరమ్మా నువ్వు? ఏమి కావాలి నీకు?' అని అడగడంతో 'నాకు ఏదో ఒక సహాయం చెయ్యి నాయనా..' అని దండం పెట్టింది. ఆ ముసలావిడ మాటతో రమణయ్య మనసు చలించి పోయింది. తక్షణమే జేబు నుంచి ఓ 200 రూపాయలు, ఆయన వెంట ఉన్న ఆవుల సుబ్బయ్య మరో 200 రూపాయల తో కలిపి 400 రూపాయలను ఆమెకు ఇవ్వడంతో ఒక్కసారిగా ఆమె మళ్లీ దండం పెట్టింది. అనంతరం ఆమెకు అవకాశం ఉంటే ఏదో ఒక సహాయం ఏదో ఒక సమయంలో సాయం చేస్తామని హామీ ఇచ్చాడు. ఇంతకీ ఆమె పేరు మండే మస్తానమ్మ, ప్రకాశం కాలనీలో ఓ ఇంటిలో ఒంటరిగా అద్దె కు ఉంటుందని తెలిపారు. కొంతమంది అక్కడ ఉండేవాళ్లు ప్రత్యక్షంగా ఈ సంఘటనను చూసి పలువురు అభినం దించారు.


ఘనంగా సీఐ కుమారుని జన్మదిన వేడుకలు



వస్త్రాలు పంపిణీ చేస్తున్నసీఐ దశరథరామయ్య

ప్రజాశక్తి -గూడూరు :బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరు రూరల్ సీఐ దశరథ రామయ్య కుమారుని వేడుకలు నెల్లటూరు గ్రామంలోని ఎస్‌టి కాలనీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మందికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు మంచిగా చదువుకుంటే ఉన్నత స్థానంలో ఉంటారని, నలుగురికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. తన కుమారుని జన్మదిన వేడుకలు ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తమ సంస్థ ద్వారా చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అశోక్, మల్లి, సాయి, కానిస్టేబుల్స్ సుబ్రహ్మణ్యం, చంద్ర పాల్గొన్నారు.

అంబేద్కర్ స్టార్ కృష్ణను ఓదార్చిన ఎమ్మెల్యే భూమన



అంబేద్కర్‌స్టార్ కృష్ణను ఓదారుస్తున్న ఎమ్మెల్యేకరుణాకరర్డ్డి

ప్రజాశక్తి - రేణిగుంట : అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ మాతృమూర్తి కాకి జయమ్మ శుభ స్వీకరణ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాల్గొని నివాళు లర్పించారు. ఆదివారం రేణిగుంట మండలంలోని జి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని స్టార్ కృష్ణ నగర్ లో కాకి జయమ్మ శుభ స్వీకరణ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టార్ కృష్ణను భూమన కరుణాకర్ రెడ్డి పరామర్శిం చారు. కాకి జయమ్మ పెద్దకర్మలో ఏపీఎస్ ఆర్‌టిసి డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి, మంగళం డిపో మేనేజర్ భాస్కర్, తిరుపతి బస్ స్టేషన్ ఏటీఎం డిఆర్ నాయుడు, అసిస్టెంట్ మేనేజర్ నిర్మల, అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ కళావతి , మాజీ చైర్మన్ సిద్ధగుంట సుధాకర్ రెడ్డి మాజీ జడ్‌పిటిసి తిరుమలరెడ్డి, వైసిపి రేణిగుంట పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నగేషం, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ, రేణిగుంట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ జూలియన్ రాజు, డాక్టర్ పరమశివన్, డాక్టర్ ప్రసాద్ రావు, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏవి రాజు, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గురునాథం, రఘు, డాక్టర్ జి సదాశివయ్య, అంబేద్కర్ బహుజన సంఘం నాయకులు వాసు, గాలి రవి, ఏర్పేడు జడ్పిటిసి తిరుమలయ్య, చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ,పార్టీలు కచ్చితంగా పెద్ద సంఖ్యలో హాజరై కాకి జయమ్మకు నివాళులర్పించారు.

శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భరత్ రెడ్డి

ప్రజాశక్తి -తొట్టంబేడు: ఇలగనూరు హరిజనవాడలో కృష్ణాష్టమి సందర్భంగా తొమ్మిది రోజులు ఉభయాల్లో భాగంగా ఆదివారం మూడో రోజు గ్రామంలో కోలాటాలు, ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి, ఎల్లయ్య, వెంకటయ్య, నాగూరయ్య, చిన్న ఎల్లయ్య, కుమార్, ప్రేమ్ కుమార్, కాలయ్య, సురేష్,నవీన్, భాను, సందీప్, రాము, శ్రావణ్, సంతోష్, శివయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

దేశాన్ని దోపిడీదారుల నుంచి రక్షించాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : భారతదేశాన్ని మతోన్మాదం పేరుతో విభజించి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్న వారి నుంచి పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదుల నుంచి పరిరక్షిం చాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు, యువతపైనే ఉందని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి ప్రసాద్ పేర్కొన్నారు. బైరాగిపట్టెడులోని బాబు జగ్జీవన్ రావు భవన్‌లో ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక తరగతులలో భాగంగా ఆదివారం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు అనే అంశంపై సభలో అధ్యక్షత వహించిన పీడీఎస్‌యు రాష్ట్ర నాయకురాలు అభిశ్రీ ప్రసంగించారు. పాలకులు తమ స్వలాభం కోసం ప్రజల ముందుకు తెస్తున్న చట్టాలు, నినాదాలను వాటి వెనుక ఉన్న ఉద్దేశాలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఎటు చూసినా ఆర్థిక పతనం కళ్ల ముందు కనిపిస్తోందని , వీటిని విద్యార్థులు చైతన్యవంతంగా లౌకిక, ప్రజాస్వామ్యవాదులుగా స్పందించా లన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, అధ్యక్షుడు ఈ భూషణం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహర్షి, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు రాజేష్, నాని, కోశాధికారి మహేంద్ర బాబు హాలో జిల్లా అధ్యక్షుడు ధనశేఖర్, మహేష్ పాల్గొన్నారు.



ఆకట్టుకున్న భీమ దుర్యోధనుల ముష్టి యుద్ధం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రామచంద్రాపురం మండలం ఎన్ ఆర్ కమ్మపల్లిలో నిర్వహిస్తున్న 57 వ ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి మహాభారత ఉత్సవాలలో ఆఖరి ఘట్టం దుర్యోధన వధ పౌరాణిక నాటకం వైభవంగా నిర్వహించారు. ఇందులో ఆఖరి రోజైన ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు భీమ దుర్యోధనుల ముష్టి యుద్ధం అందరిని ఆకట్టుకుంది. దుర్యోధనుడుగా పదిపుట్లబైలుకు చెందిన మునీరత్నం , భీముడుగా పదిపుట్ల బైలుకి దొరస్వామి, ద్రౌపదిగా వేపనపల్లికి చెందిన కృష్ణ య్య కళ్లకు కట్టినట్లుగా పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి అద్భుతంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. దుర్యోధన వధ కార్యక్రమానికి పుల్లమ నాయుడు కండ్రిగకు చెందిన నరసాని వెంకటాద్రి, చిన్న స్వామి నాయుడు కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించారు. హరికథ భాగవతారిణి సీతాలక్ష్మి స్వర్గారోహణ పర్వం, ధర్మ రాజుల పట్టాభిషేకం హరికథగా గానం చేశారు. ధర్మకర్త రమేష్ బాబు, రవికుమార్ గ్రామ పెద్దలతో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు .

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం

ఆదివారం రాత్రి మహాభారత ముగింపు సందర్భంగా అగ్నిగుండ ప్రవేశం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా భక్తులు తీసుకొచ్చిన కట్టెలను అగ్నిగుండం దిమ్మెపై అమర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి కట్టెలకు నిప్పంటించి అగ్గి నిప్పులు తయారుచేసి దిమ్మె మీద పరిచారు. ఉపవాసాలు ఉన్న భక్తులు ద్రౌపది అమ్మవారి ఉత్స విగ్రహాన్ని నెత్తిన పెట్టుకుని అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి అర్చకులు బ్రహ్మర్షి వెంకటరత్నం ఆచారి, లలితమ్మ కుటుంబ సభ్యులు, అర్చకులు హరి ఆచారి, దేవీభార్గవి, మురళీమోహన్, దేవి, లోకేష్, రామ్మూర్తి ఆచారి, జమున, అరవింద ఆచారి, కవిత, రాకేష్, అపర్ణ, లోకనాథం ఆచారి, మురళి, మధు, శివలీలలు ఉభయదారులుగా వ్యవహరించారు.

మృతురాలి కుటుంబానికి ఎంఎల్‌సి సిపాయి భరోసా



ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని బండారుపల్లి గ్రామ పంచాయతీలో చెన్నంపల్లి మునెమ్మ కుటుంబాన్ని డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి సిపాయి భరోసా కింద 40 రకాల నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు, ఎం రాము, ఎం ముని కృష్ణారెడ్డి, ఎం నాదముని రెడ్డి, సి మురళి, సి బాలాజీ, టి మునిరత్నం రెడ్డి, కె రాజు, జి చంద్రారెడ్డి, ఎస్ దాము, వై వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.